
# శాసనమండలి ప్రతిపక్ష నేతగా మధుసూదనాచారి

**షాద్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్సీ మధు సూదన చారిని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కొందూ టి నరేందర్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా ఆయనకు పుష్ప గుచ్ఛా లను అందజేసి జన్మదిన శుభాకాంక్షలతో పాటు దసరా శుభాకాంక్షలను తెలిపారు. ఎమ్మెల్సీ మధుసూదన చారిని కలిసిన వారిలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



మధుసూదన చారికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# త్రో బాల్ అంతర్జాతీయ స్థాయి విజేత టీంలో మేడ్చల్ విద్యార్థిని



**మేడ్చల్, అక్టోబరు 13. ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలో గెలుపొందిన టీంలో మేడ్చల్ విద్యార్థిని పాలుపంచుకున్నది. మేడ్చల్ పట్టణానికి చెందిన అంగన్‌వాడి టీచర్ శోభరాణి. కుమార్ తంపతుల కూతురు కత్తి ప్రసన్న కుమారి కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 4వ సంవత్సరం చదువుతున్నది. చదువుతో పాటు త్రో బాల్‌లో ప్రతిభ కనబర్చి మంచి క్రీడాకారిణిగా ఎదిగింది. గత ఆరు నెలల క్రితం జాయతీ స్థాయి త్రో బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో ఆమె అంతర్జాతీయ పోటీల్లో ఆడటానికి ఎంపికైంది. ఇండియా ఉమెన్స్ టీంలో స్థానం సంపాదించిన ఆమె మూడు రోజుల క్రితం థాయలాండ్ బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలో పాల్గొనగా ఇండియా టీం విజేతగా నిలిచింది. ఆమె ఆదివారం తెల్లవారు జామున మేడ్చల్‌లోని ఇంటికి చేరుకోవడంతో పలువురు ఆమెను అభినందించారు.

# భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు



శమిచెట్టుకు పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



ప్రజలకు పాలపిట్ట దర్శనం కల్పిస్తున్న చీఫ్ విప్,ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



జమ్మి చెట్టు నుండి జమ్మిని తెంపుకుంటున్న చీఫ్ విప్,ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**కొడంగల్,అక్టోబరు 12ప్రభాతవార్త** విజయదశమి పర్వ దినాన్ని పురస్కరించుకొని శనివారం కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ తిరుపతిగా పేరొందిన కొడంగల్ వెంకటేశ్వర దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తు బస్టాండ్ సమీపంలోని పారువేట మండపానికి తీసుకువచ్చారు. అనంతరం అక్కడే పూజల అనంతరం పారువేట ఉత్సహంలో భాగంగా ఏర్పాటు చేసిన శమి(జమ్మి)చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం జమ్మి ఆకులను ఒకరికొకరు పంచుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం మాదిరిగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కుటింబీకులు గుర్రంపై ఊరేగుతు స్దానిక మహదేవుని ఆలయం ముందు ఏర్పాటు చేసిన శమ్మి(జమ్మి)చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకులతో ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మేన్, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, పట్టణ మాజీసర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మేన్ ఆర్. జగదీశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి భాస్కర్ తదితరులు పాల్గొని ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## మేడ్చల్‌లో..

**మేడ్చల్, అక్టోబరు 13. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో దసరా పండుగ వేడుకలను ప్రజలు ఉత్సహంగా జరుపుకున్నారు. శనివారం ఉదయం నుంచే ప్రజలు పండుగలో మునిగి తేలారు. సాయంత్రం ప్రజలు నూతన వస్త్రాలు దరించి పాలపిట్టను చూశారు. అదే విదంగా సాయంత్రం గ్రామాల్లో ప్రజలు జండాలు ఎగురవేసి, సామూహికంగా కలిసి వేళ్లి జంబి చెట్టుకు పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. ఆనంతరం ఆల యాల్లో పూజలు జరిపి ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని పూజలు జరిపి రావణాసుర దహనం చేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో స్థానిక మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రావణాసుర దహన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమాల్లో మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి, కౌన్సిలర్లు దేవ, శివకుమార్ యాదవ్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఉప సర్పంచ్ నర్సింహరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు రాఘవేందర్ గౌడ్, భద్రారెడ్డి, సందీప్ గౌడ్, శేఖర్ గౌడ్, నవీన్‌రెడ్డి గీతా మధూకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో..

**తాండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తాండూరులో దసరా వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో సామూహిక దసరా వేడుకలను నిర్వహించారు. ఉత్సవ సమితి అధ్యక్షురాలు, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహా ర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిద పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ముందుగా స్థానిక నెహ్రూగంజ్‌లోని శ్రీ రేణుకా నాగ ఎల్లమ్మ దేవాలయం నుండి అమ్మవారి శోభయాత్ర నిర్వహించారు. ఆమ్మవారి చిత్ర పటాన్ని వాహనంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరే గింపు మర్రిచెట్టు కూడలి నుంచి గాంధీచౌక్, భద్రేశ్వర చౌక్, మార్వాడిబజార్‌ల మీదుగా పాతతాండూరు శ్రీ భవానిమాత (భోనమ్మ) దేవాలయం వరకు జనరంజకంగా శోభయాత్ర కొనసాగింది. ఈ శోభయాత్రలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, వీరశైవ సమాజం, గౌడ సంఘం సభ్యులతో పాటు పట్టణ ప్రముఖులు, వివిద పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయం దగ్గర సామూహిక దసరా వేడుకలను నిర్వహించారు.

## దుర్మార్గాన్ని ఖండించాలి : ఎమ్మెల్యే

**షాద్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** సమాజంలో ఎల్లప్పుడు దుర్మార్గాన్ని ఖండిస్తూనే అందరు సన్మార్గంలో నడిచేలా చేయడం ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. దసరా సంబరాలలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, బంగారు మైసమ్మ ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విజయ దశమి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకంలో పాపం హద్దు మీరినపుడు దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి దేవుడు జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తాడని తెలిపారు. హిందువుల సమైఖ్యత కోసం కృషి చేస్తున్న హిందూ సంస్థలు, నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## దుష్ట శిక్షణకు నేను సైతం

దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం తాను ఎల్లప్పుడు సిద్ధమేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. విజయదశమి వేడుకల్లో భాగంగా బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దసరా వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బంగారు మైసమ్మ ఆలయాన్ని నిర్మించి పెద్దఎత్తున విజయదశమి వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అందె మోహన్‌ను అభినందించారు. చిన్నతనం నుండే ఆధ్యాత్మికతను అలవర్చుకొని ఆలయాన్ని నిర్మించి ప్రజలను ఆధ్యాత్మికత వైపు నడిపిస్తున్న అందె మోహన్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సౌమ్య అందె మోహన్ దంపతులతో పాటు పులిమామిడి రాజేష్ గౌడ్‌లను ఎమ్మెల్యే అభినందించారు.



షాద్‌నగర్ దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# సీఎంకు విజయదశమి శుభాకాంక్షలు

**కొడంగల్,అక్టోబర్ 13ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని తాండూర్, పరిగి, చేవేళ్ళ ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, యాదయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా పండుగ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజక వర్గం కొడంగల్ పర్యటన సందర్భంగా వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.సీఎంను కలిసిన వారిలో రోహిన్‌రెడ్డి తదితరులున్నారు.

# మళ్లీ బిఆర్‌ఎస్‌దే రాజ్యం

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ధీమా



కేటీఆర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త, :** భవిష్యత్తులో మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీదే రాజ్యం వస్తుందని మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన షాద్‌నగర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకు ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతున్నదని, ప్రజలను ప్రభు త్వ ప్రజా వ్యతిరేఖ పోరాటాల వైపు ఉద్యమాలుగా మల్చాలని కేటీఆర్ సూచించినట్లు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, నాయకులు

**కడ్తాల్ అక్టోబరు 13 ప్రభాతవార్త :** మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం అంజయ్య యాదవ్ షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నర్సింహ, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి, రైతు అధ్యక్షులు వెంకట్‌రెడ్డిలతో కలిసి మైసిగండి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు అంజయ్య యాదవ్‌ను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండడంతో రైతులు చాలా సంతోషంగా ఉండేవారని, ప్రస్తుతం రైతుల బాధలు వెలకట్ట లేనివని అన్నారు. ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.

# ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జీవితంలో ప్రతి సమస్యకు మానసిక ఆందోళన పడకుండా ప్రతిఒక్కరు సంతోషంగా ఉండేందుకు ప్రయత్నించాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. విజయదశమిని పురస్కరించుకొని పెద్దేముల్ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, యువనాయకులు రవికుమార్‌రెడ్డి, శషికుమార్.రాము హైద్రాబాద్‌లో పైలెట్‌రోహిత్‌రెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై దుర్గాదేవి ఆశీస్సులుఉండాలని ఆకాంక్షించారు. విజయదశమి సందర్భంగా అందరికి విజయమే చేకూరాలని అన్నారు.

## రాజుకు అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం అభినందనీయం

**పూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** దళిత వర్గానికి చెందిన కద్మూరు రాజుకు అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం అభినందనీయమని పలువురు వికారాబాద్ జిల్లా మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహిత కద్మూరు రాజును జిల్లా మాలమహానాడు అద్వర్యంలో ఆదివారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామానికి చెందిన కద్మూరు రాజు దళిత వర్గాల అభివృద్ధికి పాటు పడినందుకు గుర్తుగా ఈ అవార్డు వరించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత రాజు మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం వల్ల ప్రజలకు సేవచేసే బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు బి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, ఎడ్ల సురేష్, కోశాధికారి రత్నం, అధికార ప్రతినిధి ఆర్ రాములు, సోషల్ మీడియా ఇంచార్జి శ్రీనివాస్, సలహాదారులు అనంతరాములు, వివిధ మండలాల నాయకులు పోచయ్య, వెంకట్, వసంతకుమార్, యాదయ్య, బందయ్య, భీంభరత్ తదితరులు పాల్గొన్నారు.



రాజును సన్మానిస్తున్న జిల్లా మాలమహానాడు నాయకులు,తదితరులు

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే శంకర్



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే శంకర్, తదితరులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 13) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో ఇటీవల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసిన సందర్భంగా స్థానిక నేతలతో కలిసి ఆదివారం కొడంగల్‌కు వెళ్లి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ దశమి శుభాకాంక్షలు కూడా పలువురు తెలియజేశారు. కొందుర్గు మండలంలో దాదాపు 150 కోట్ల వ్యయంతో విద్యాభివృద్ధి కోసం సమీకృత గురుకులం ఏర్పాటు చేయడం ఎంతో విషయమని, తమ ప్రాంతం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చినందుకు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రుణపడి ఉంటుందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో అన్నారు. సమీకృత గురుకులాల ఏర్పాటు రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలోనే నియోజకవర్గానికి మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో చిత్తశుద్ధి ఉందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున ప్రభుత్వం చేపడుతుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. కొడంగల్‌కు ప్రత్యేకంగా తరలివెళ్లిన నాయకులకు, కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి సైతం ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్గనూరు బస్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, కెకె కృష్ణ, అందె మోహన్, తుపాకుల శేఖర్, రాజేష్ గౌడ్, అక్రం, రాయికల్ శ్రీనివాస్, విజయ్‌కుమార్ రెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దుర్గామాతా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి ఆకాంక్షించారు. పెద్దేముల్ మండలం కందనెల్లిలో దుర్గామాతాను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండి, పిల్లపాపలు సంతోషంగా ఉండాలని అన్నారు. దుర్గామాత కమిటికి రుద్రారంపి.మహిపాల్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి.మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, డివైనర్సిములు, యువనాయకులు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గామాత శోభయాత్ర

## కోలాటాలు,నృత్యాలతో యువత సందడి



ఘనంగా అమ్మవారి శోభయాత్రలో పాల్గొన్న భక్తులు



నృత్యాలు చేస్తున్న మహిళామణులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు దుర్గామాత అమ్మవారు ఘనంగా పూజలందుకుంది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అందులో భాగంగా జిల్లాలోని నియోజకవర్గాలలో, మండలాల్లో, గ్రామాల్లో దుర్గాదేవిని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలలు దూర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తొమ్మిది రోజుల అనంతరం దుర్గాదేవిని భక్తులు శనివారం సంప్రదాయ బద్దంగా గంగమ్మ ఒడికి సాగనంపారు. రంగారెడ్డి జిల్లాలోని పలు పట్టణాలు, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో నిర్వహించిన దుర్గామాత అమ్మవారి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. డిజే పాటలు, కోలాటాలతో భక్తులు, యువత, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి శోభయాత్ర పొడవునా నృత్యాలు చేశారు. ఈ నృత్యాలు పూపరులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా అమ్మవారి మాల ధరించిన స్వాములు భజనలు చేశారు. అంతకు ముందు అమ్మవారి చీరెలు, ఇతర సామాగ్రిని వేలం వేయగా భక్తులు పోటీ పడ్డారు. అనంతరం శమీ జమ్మిచెట్టుకు పూజలు చేసి ఒకరికొకరు పంచుకుని అలయ్ బలయ్ తీసుకుని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# తాండూరు అభివృద్ధే ప్రధాన లక్ష్యం

## రెండేళ్లలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

### తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించిన తాండూరు ప్రాంత ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు సేవ చేస్తానని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.. గత 30ఏళ్ల తన రాజకీయ అనుభవాల్లో ఎక్కడా అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని తెలిపారు. ఇక ముందు కూడా ఎక్కడా అవినీతికి పాల్పడేది లేదని, ప్రోత్సమించేది కూడా లేదని తెగేసి చెప్పారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాండూరు ప్రాంత అబివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని విమర్శించారు. పదేళ్లుగా ఎక్కడా అభివృద్ధి జరగలేదని అన్నారు. గత ప్రభుత్వాలు తాండూరు ప్రాతంలోని కోట్‌పల్లి, శివసాగర్, జుంటుపల్లి ప్రాజెక్టుల అభివృద్ధిని గాలికి వదిలేశారని అన్నారు. చిలుక వాగు, గొల్ల చెరువు అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. శిలాఫలకాలు వేయడం తప్పా అభివీద్ధి చేయలేదని అన్నారు. బషీరాబాద్ మండలంలో నీల్లపల్లి, మైల్వార్ పరిధిలోని కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు సమస్యలను కూడా పట్టించుకోలేదని తెలిపారు. తాండూరు -వికారాబాద్ రోడ్డుతో పాటు నియోజకవర్గంలోని రోడ్ల దుస్తితిపై నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాకే పెండింగ్ పనులపై దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వచ్చే రెండేళ్లలో తాండూరులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి తీరుతామని అన్నారు. తాండూరు ప్రజలకు ఇచ్చిన ప్రతి మామీని నెరవేర్చి తీరుతామని తెలిపారు.



బేగంపేట శ్రీభూలక్ష్మీ అమ్మ వారి ఆలయంలో దివ్య రామబాణం

## శ్రీభూలక్ష్మీ అమ్మవారి దేవాలయానికి చేరుకున్న దివ్య రామబాణం

### దర్శించుకుని పూజలు నిర్వహించిన సినీ హీరో సుమన్

**బేగంపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త :** బేగంపేట ప్రకాశంనగర్ శ్రీభూలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో దివ్య రామబాణం చేరుకుంది. దివ్య రామబాణాన్ని చూసి తరించేందుకు సినీనటులు సుమన్, టీఎంసీ బ్యాంకు చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ శ్రీసత్యం శ్రీరంగం, బేగంపేట ఇన్‌స్పెక్టర్ చిర్ర రామయ్య, గంగాధర్‌గౌడ్, అరుణ్‌గౌడ్, సంజయ్ విడియాల, గోవిందరావు, శేఖర్, కృష్ణ, చిరంజీవి, జగదీష్, బాల, మోహిత్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు దివ్య రామబాణాన్ని చూసి తరించారు. చల్లా శ్రీనివాస్‌శాస్త్రి కానుకగా అందించిన ఒక కిలో బంగారు, 13 కిలోల వెండితో తయారు చేసిన దివ్య రామబాణం ప్రకాశంనగర్ శ్రీభూలక్ష్మీ ఆలయానికి చేరుకోవడంతో పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ అవకాశాన్ని తమ ప్రాంత భక్తులకు కల్పించిన వారికి ఆలయ నిర్మాణదాత, నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు విశాల్ సూధామ్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన అతిథులను విశాల్ సుధామ్ దుశ్శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన కోట నీలిమ

**బేగంపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త :** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ని కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ కల్సి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రజల శ్రేయస్సు కోసం జరుగుతున్న సేవలను మహేష్‌కుమార్‌గౌడ్ కొనియాడారు.

## విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి

**కంటోన్మెంట్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** దసరా వేడుకలు పురస్కరించుకొని ఎస్.పి.ఆర్. విద్యాసంస్థలో నిర్వహించిన దాండియా, బతుకమ్మ వేడుకల్లో ప్రతిభవన కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ప్రశంసపత్రాలను అందజేసి ఒక్కొక్క విద్యార్థికి 5 వేల రూపాయల నగదు బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి. ఆర్.గ్రూప్ విద్యా సంస్థల అధిపతి రణదీర్ రెడ్డి, దాండియా, బతుకమ్మ ఉత్సవ నిర్వాహకులు నల్లపోచమ్మ, జయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు



దసరా ఉత్సవాల్లో పాల్గొన్న మ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

**కంటోన్మెంట్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం బోయిన్‌పల్లి సౌజన్యకాలనీలో నిర్వహించిన వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎం.ఎల్.ఆర్. విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డిలు, అరుధంతి ఆసుపత్రి డైరెక్టర్ మ ర్రి దీరన్ రెడ్డి, డాక్టర్ ఎన్.ఎల్.ఎన్. రెడ్డి, నరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నాగదేవత సహిత పోచమ్మ ఆలయంలో అన్నదానం




అన్నదానంలో పాల్గొన్న కమిటీ నిర్వాహకులు ఏడుకొండలు

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 13, ప్రభాతవార్త :** దేవి నవరాత్రులు సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానందనగర్‌లో శ్రీకనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు కలవల ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదేవిధంగా గత 13సంవత్సరాలుగా గూన్పాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీనాలాల్ ద్రౌపదిదేవి దంపతుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కలవల ఏడుకొండలు, మునగాల పద్మారావు, ముత్యాల శ్రీను, సింహాద్రి వెంకటేశ్వర్‌రావు, గణేష్ నాగేశ్వరరావు, పోలిశెట్టి శ్రీను, కాయితీ యాదవరెడ్డి, పులిగోళ్ల శ్రీనివాస్‌రావు యాదవ్, గంగుమళ్ళ వరప్రసాద్, గమిడి రాజు, చిలకల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించిన కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

**నిజాంపేట్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** విజయదశమి సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారిని అన్ని అవతారాల రథంపై ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలన్ నరసింహారెడ్డి, కొలన్ భద్రారెడ్డి, పంగా శ్రీనివాసరావు, సత్యం పంతులు తదితరులు పాల్గొన్నారు.



జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా విజయదశమి వేడుకలు



విజయదశమి వేడుకల్లో పాల్గొన్న కె.యం.ప్రతాప్, విశాల్‌గౌడ్

**పేట్ బషీరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, విజయదశమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రామాంజనేయ యువజనసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలకు, రావణ దహనకాండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీపీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్ కె.ఎం.ప్రతాప్, యువనేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్‌గౌడ్ విచ్చేశారు. ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శాంతికి జీవనంగా తెల్లపావురాలను ఎగర వేశారు. ఓం జెండా ఆవిష్కరణ, జమ్మిచెట్టు పూజ, బాణాసంచా అనంతరం రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిని దర్శనం చేసుకుని, ఆ తదుపరి అలై బలై నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామంలో, చుట్టు ప్రక్కల కాలనీలలో, బస్తీలలో ప్రైవేట్ వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్లు డా. రామచందర్, డా.సురేష్, డా.స్వాతిరెడ్డి, డా. విశాల్, డా. ఉదయ్‌గౌడ్, డా. విజయ్ ప్రేమ్, ఫార్మసిస్ట్ వెంకటరెడ్డి, ప్రైవేట్ విద్యా సంస్థలను నెలకొల్పి నాణ్యమైన విద్యను అందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్‌లను వారి సేవలను గుర్తిస్తూ జగత్‌గౌడ్, మంథని పద్మ, చింతల మానస్ యాదవ్‌లను శాలువాతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఠాకూర్ రాజేందర్ సింగ్, చెరుకుపల్లి శివారెడ్డి, ఉల్పీ సత్తయ్య, గొరిగే సత్తయ్య, వడ్ల శ్రీరాములు, కృష్ణ, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జీవనసంవేదన చిత్రకారుడు శీలావీర్రాజు

### ప్రఖ్యాతకవి, విమర్శకుడు నాళేశ్వరం శంకరం

***రవీంద్రభారతి, అక్టోబరు 13 ప్రభాతవార్త :*** తెలుగు సాహిత్యంలో మరచిపోలేని సృజనాత్మక రచనలను అందించిన సాహితీకారుల స్మృతిలో ప్రముఖకవి, రచయిత శీలావీర్రాజు సాహిత్యం, జీవితంపై రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నా దృష్టిలో అనే కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకుడు నాళేశ్వరం శంకరం శీలావీర్రాజుపై సమగ్రంగా విశేష ప్రసంగం చేస్తూ ఆయన ప్రయోగవాది, సౌందర్యోపాసకుడు, ప్రకృతి అన్వేషకుడు, సహృదశీలి, ప్రధానంగా మధ్యతరగతి జీవన సంవేదన చిత్రకారుడు అని కొనియాడారు. వీర్రాజు వచన కవిత్వ కథలకు మార్గదర్శి, వచన కథావ్యాసాలకు ఆద్యుడు కూడా అన్నారు. ఒకరోజు నగర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని మళ్ళీ వెలుగు అనే కావ్యంగా మలిచాలడన్నారు. వచన కవిత్వ ఉద్యమానికి కుందుర్తి తర్వాత వచన కవిత్వానికి కర్త ఖర్త క్రియగా ఉంటూ ఆయన స్థాపించిన ఫ్రీవర్స్‌ఫ్రంట్ ముందుకు తీసుకెళ్లి ఆ ఉద్యమాన్ని విస్తృతపరిచాడని తెలిపారు. మార్క్సిస్టు భావజాలం కలిగిన వీర్రాజు కిటికీకన్ను, ఎర్రడబ్బా రైలు సంపుటాలతో మధ్యతరగతి సంస్కృతిలో కొట్టుకుపోకుండా నిలబడ్డారని, తెలుగు సాహిత్యంపై చెరిగిపోని కవితాత్మక ముద్ర శీలావీర్రాజు అని నాళేశ్వరం శంకరం విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ రచయిత, సాహితీమూర్తులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాద్‌తో కాంగ్రెస్ నేత భేటీ



రంగనాద్‌తో బేటి అయిన కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో సోమవారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం రవికుమార్ బేటి అయ్యారు. ఈ మేరకు సోమవారం ఎన్ఆర్ఐ కిరణ్‌తో కలిసి గడ్డం రవికుమార్ తదితరులు హైడ్రా కమిషనర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల రక్షణకు హైడ్రా కమిషనర్ రంగనాద్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. హైడ్రా పేరుతో నగరంలో ఎంతో మార్పు వచ్చిందని, నగరాభివృద్ధికి మరిన్ని మార్పులు రావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో జమ్మిచెట్టు పూజలు

**నిజాంపేట్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఉమామహేశ్వర స్వామి దేవాలయం, శ్రీనల్లపోచమ్మ దేవస్థానం నందు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జమ్మిచెట్టు పూజ, అమ్మవారి చీరల వేలంపాట, రావణ దహన, రాజీవ్ గృహకల్పలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు, ఆలయ ప్రెసిడెంటన పితాని శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ సరాళ లక్ష్మణ్, ముఖ్య సలహాదారు రామ్ చంద్రనాయక్, ట్రెజరర్ వి.వి.రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శి, సలాడి శివ, బాలకృష్ణ, లక్ష్మణ్, ట్రెజరర్2 సరిత, విజయలక్ష్మీ, ఉష, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు

**మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధి లోని పలు ప్రాంతాలలో అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు జరిగాయి. పల్లె చెరువు, మధుబన్ కాలనీ ప్రాంతాలలో శ్రీ బలరామ కృష్ణ భక్త భజన మండలి ఆధ్వర్యంలో జరిగిన జమ్మి చెట్టు ప్రత్యేక పూజ, రావణ దహన కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కాగా పలు ప్రాంతాలలో ప్రజలు దసర పండుగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు.



దసరా ఉత్సవాలలో పాల్గొన్న తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



హరీష్‌రావుతో భేటి అయిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్టీ నేతలు

## మాజీ మంత్రి హరీష్‌రావుతో ఉప్పల్ బిఆర్ఎస్ నేతల బేటి

**ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి, జెల్లి మోహన్, గుడి మధుసూధన్‌రెడ్డి, పిల్లి నాగరాజు, బి.కైలాసపతిగౌడ్, మంచికంటి రాజవర్ధన్‌గుప్త, కృష్ణగౌడ్, వీరేందర్, కృష్ణారెడ్డి, గడ్డం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో పండుగ చేసుకోవాలని సూచించారు. దసరా పండుగ సందర్భంగా హరీష్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అలయ్,బలయ్

**ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** చిలుకానగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం అలయ్, బలయ్ కార్యక్రమం నిర్వహించారు. చిలుకానగర్ మార్కండేయస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు దాసరి కృష్ణ, గూడ శ్రీశైలం, సకినాల ప్రసాద్, దేవసాని బాలచందర్, వడ్డేపల్లి కిషోర్, బి.శ్రీనివాస్, పి.నర్సింగ్, బోడ విద్యాసాగర్, నాగార్జున, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అలయ్, బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి ఏటా ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

**ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో దసరా పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తరంగిణి నాట్య గురువు ఉమా మహేశ్వరి శిష్య బృందంచే కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబపరాకు, రంగ పూజ, పుష్పాంజలి, బాలగోపాల, కల్యాణ రామ, దేవాదేం, భజే,జావలి, ఇదిగో పరమ పురుషుడు, జానకి, అన్నమయ్య కీర్తనలు, శివతాండవం, మంగళం అంశాలను కళాకారులు నీలిమ, మహతి, జాయి, శృతి, సమీక్ష, రియన్షిక, స్నిగ్ధ, సాహితి, శ్రీలక్ష్మి, శావ్య, మల్లికా, యుక్తశ్రీ, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి కారుణ్య తమ ప్రదర్శనలో ఆకట్టుకున్నారు. సోమవారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

### చిక్కడపల్లి కోనసీమ ద్రావిడ సంఘం ఆధ్వర్యంలో

# దసర నవరాత్రి వేడుకలు

**చిక్కడపల్లి అక్టోబరు 13 ప్రభాతవార్త:**

చిక్కడపల్లి కోనసీమ ద్రావిడ సంఘం ఆధ్వర్యంలో దసర శరన్నవ రాత్రోత్సవాలను పురస్కరించుకుని విజయదశమి సందర్భంగా చండీహోమం కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా ప్రతిభకనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్లను, బంగారు పతకాలను అందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో వడ్లమాని బాలామాణి, ఆధిభట్ల కామేశ్వరరావు, బండి శ్రీనివాస్, కందాళ భాస్కర రామచంద్ర, డివిఎ్వి.సత్యనారాయణ, కర్రా లక్ష్మినారాయణ, పేరి భీమశంకరం, మంథా నరసింహశాస్త్రి, దక్షిణామూర్తి, అనంతలక్ష్మి, మేనేజర్ త్రిమూర్తి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, బంగారు పతకాలను అందించిన దృశ్యం

# ఉప్పల్ సర్కిల్‌లో ఘనంగా దసరా వేడుకలు

**ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో దసరా సమ్మేళనం వేడుకలను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రజల ఆనందోత్సాహాల మధ్య టపాసులు కాల్చి దీపావళీని తలపించేలా దసరా పండుగను చేసుకున్నారు. చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రతీకగా నిర్వహించే రావణ దహన కార్యక్రమాలు పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. ఉప్పల్ మున్సిపల్ స్టేడియం, పెద్ద మసీదు, చిలుకానగర్, బీరప్పగడ్డ, రామంతాపూర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో దసరా ఉత్సవాల సందర్భంగా రావణ దహనం నిర్వహించారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, కంది కంటి అశోక్‌గౌడ్, బజారు జగన్‌గౌడ్, పాండుగౌడ్, తెల్కల మోహన్‌రెడ్డి, పూజల ప్రభాకర్, బాకారం లక్ష్మణ్, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, బిక్కుమళ్ల అంజయ్య గుప్త తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావణ దహనం, జమ్మి పూజ, పాలపిట్ట దర్శనం తదితర కార్యక్రమాలు ముఖ్య అతిధుల చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు తౌఫిక్, ఈగ అంజయ్య, లుకాస్, రఫీక్, జలీల్‌పాషా, గొరిగె ఐలేష్, జన్ని రఘు, సోము జంగయ్య, అమరేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పెద్ద మసీదు వద్ద ఉత్సవ కమిటి నిర్వహకులు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, చిందం వెంకటేష్, బోరంపేట రవి, తలారి జహంగీర్, తలారి విజయ్, వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆధ ర్వ్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా చేయడం హర్షనీయమన్నారు. ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. అదే విధంగా గణేష్‌నగర్ చౌరస్తాలో దసరా సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.

**రామంతాపూర్‌లో...**

రామంతాపూర్ ప్రధాన రహదారిలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు బుర్ర రాజేశ్వర్, చైర్మన్ వల్లపు జగన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉత్సవాలకు తగు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా రావణ దహనం, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సవ సమితి నేతలు పాల్గొన్నారు.

**చిలుకానగర్‌లో...**

చిలుకానగర్ చౌరస్తాలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రావణ దహనం, జమ్మిపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలుకానగర్ గ్రామ పెద్దలు గోనె అంజయ్య, దేవసాని బాలచందర్, బూర్గుల రమేష్‌గౌడ్, కొంపల్లి బాలరాజు, పాల్వంచ విఠల్, ఆర్.బలరామ్, శామీర్‌పేట చంద్రయ్య, గోపాల్‌రెడ్డి, ఎద్దు బిక్షపతి, భరత్‌రెడ్డి, కొంపల్లి రవీందర్, స్వామి యాదవ్, తిరుపతి, సత్యనారాయణ, మల్లేశం, తుమ్మల రమేష్, మొట్టె పున్నంరాజ్, ఎం.విజయ్, కమిటి సభ్యులు సుధాకర్‌రెడ్డి, మడిపడిగ శ్రీనివాస్, పాల్మకుల సురేష్, డప్పు దత్తుసాయి, నరేష్, తోట సమ్మయ్య, వినయ్‌రెడ్డి, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వేలంలో దుర్గామాత లడ్డూను పొందిన రావుల నర్సింహ

## దుర్గామాత లడ్డూ, పట్టుచీర, కలశానికి వేలాలు

### రూ.1.84 లక్షలు పలికిన లడ్డూ.. రూ.1.65 లక్షలు పలికిన పట్టుచీర

**సరూర్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడ గ్రామంలో దుర్గామాత చేతిలో లడ్డూ వేలంలో రూ.1,84,444 పలికింది. అదే విధంగా అమ్మవారు ధరించిన పట్టు చీర రూ.1,65,500, పూజా కలశం రూ.43 వేలు పలికాయి. గణేష్ లడ్డూ వేలాల మాదిరిగానే ఈ గ్రామంలో దుర్గామాత లడ్డూను, చీరను వేలం వేయడం ఆచారంగా వస్తున్నది. ఈ క్రమంలో ఆదివారం దుర్గామాత నిమజ్జన ఊరేగింపు శోభాయాత్ర సందర్భంగా గ్రామ కూడలిలో వేలాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డూకు జరిగిన వేలంలో అందరి కంటే ఎక్కువ పాట పాడిన గ్రామస్తుడు రావుల నర్సింహ రూ.1,84,444లకు దక్కించుకోగా అమ్మవారి పట్టుచీరను జక్కిడి సురేందర్‌రెడ్డి రూ.1,65,500లకు, పూజా కలశాన్ని రూ.43 వేలకు పుట్టగళ్ళ రాజు కైవసం చేసుకున్నారు. వేలాల అనంతరం వేలం విజేతలను సన్మానించి వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కొలను రాజవర్ధన్‌రెడ్డి, జక్కిడి గోవర్ధన్‌రెడ్డి, కొండా హేమంత్‌రెడ్డి, చిప్ప భాస్కర్, జక్కిడి సురేందర్‌రెడ్డి, గుండ్ల గణేష్, కొలను మహిపాల్‌రెడ్డి, గొరిగె జంగయ్య, దడిగె నాగేశ్, జక్కిడి నరేందర్‌రెడ్డి, పల్లె సాయికిరణ్‌గౌడ్, సామ లక్ష్మారెడ్డిలతో పాటు గ్రామ, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలి

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 13, ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం పొందారు. శనివారం రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 13, ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వివేనాంద నగర్‌లోని రోడ్డునెంబర్ 7లో స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షులు గంగుమళ్ళ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో స్వామి వివేకానంద సేవా సమితి చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పెండం శివరామ్, పప్పుల వెంకటమహేష్, సురేంద్ర, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా మహాసమాధి ఉత్సవాలు

**సరూర్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రశాంతిహిల్స్‌లోనున్న ద్వారకామాయి సాయిబాబా పీఠంలో సాయిబాబా మహాసమాధి ఉత్సవాలు, విజయ దశమి పర్వదిన పూజలు ఘనంగా జరిగాయి. దసరా విజయ దశమి రోజే బాబా మహా సమాధి అయిన సందర్భంగా ప్రతి సంవత్సరం పీఠంలో కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా శనివారం పీఠాధిపతి అయిన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన దత్త సిద్ధాంత ఆదికర్త పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో బాబాకు ప్రత్యేక పూజలు, ఈశ్వరాభిషేకం, శ్రీచక్ర పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో సినీ దర్శకుడు, నిర్మాత ఎంఆర్‌సి చౌదరి, జస్టిస్ చంద్రకుమార్, స్పెషల్ బ్రాంచి ఇన్స్‌పెక్టర్ సురేష్, మీర్‌పేట్ ఎస్ఐ సుధాకర్, పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్, బాబా భక్తులు ఎస్‌పి శాస్త్రి, విమల శాస్త్రి, చారి, రాధాకృష్ణ, సాయిలలిత్‌తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కనుల పండువగా విజయదశమి వేడుకలు

**సరూర్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** విజయ దశమి పర్వదినం సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఓల్డ్ బాలాజీనగర్‌లో రావణ దహన కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ కూడలిలో రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించి జై శ్రీరాం, జై దుర్గా భవానీ నినాదాలు చేశారు. అనంతరం నవరాత్రుల్లో అమ్మవారికి సేవలందించిన హరిణి, పరమేశ్వరి, కృష్ణవేణి, లక్ష్మి తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు మధుసూదన్‌రావు, డాక్టర్ వెంకన్న, నాగేశ్వరచారి, అరుణ్ కుమార్, ఆంజనేయులు, మహేష్ గౌడ్, వంశీ (బిట్టు), రాంబాబు, సునీల్, కృష్ణ, పాండులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చారిత్రక మీర్‌పేట్ బురుజు వద్ద విజయ దశమి సంబరాలు

**సరూర్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్ పాత గ్రామంలోనున్న చారిత్రక బురుజు వద్ద విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాషాయ ఓం జెండాను మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి స్వగ్రామానికి చెందిన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మీర్‌పేట్ చౌరస్తాలోని కాశీ నర్మదేశ్వర స్వామి ఆలయం వద్ద రావణ దహనం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మాజీ పోలీస్ పటేల్ స్వర్గీయ తీగల సత్యనారాయణరెడ్డి తనయుడు, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, తీగల నితీష్‌రెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, కీసర శ్రీనివాస్‌రెడ్డి, కీసర సుధాకర్‌రెడ్డి, తీగల సాయినాథ్‌రెడ్డి, ఎడ్ల మల్లేష్ యాదవ్, పల్లె ఉమేష్‌గౌడ్, పెండ్యాల శ్రవణ్‌కుమార్, పెండ్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడలో కనుల పండువగా రావణ దహనం

**సరూర్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** జిల్లెలగూడలోని చారిత్రక శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి ఆలయంలో రావణ దహన కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, కాలనీవాసులు ఆలయ ఆవరణలో శమీ పూజను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, సిహెచ్ జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు బొక్క రాజేందర్‌రెడ్డి, పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, ఎనుగుల అనిల్ యాదవ్, నాయకులు అర్కల కామేష్‌రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అర్చకులు డింగరి రామాచారి, రాఘవాచారిలతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో హరిహర క్షేత్రం మూలవిరాట్ శంకుస్థాపన

**ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లో అధునాతన హంగులతో నిర్మిస్తున్న శ్రీ చిలుకేశ్వర అంజనేయస్వామి దేవాలయం (హరిహర క్షేత్రం) మూల విరాట్ శంకుస్థాపన, ఉపాలయాల యంత్ర ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షుడు దాసరి కృష్ణ, ఉపాధ్యక్షుడు బూర్గుల రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ చిలుకేశ్వర అంజనేయస్వామి ఆలయ పునఃప్రతిష్టాపనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా మూల విరాట్ ఆలయానికి శంకుస్థాపన, ఉపాలయాల యంత్ర ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు దేవసాని బాలచందర్, జెల్లి మోహన్, అడెపు అంజయ్య, శామీర్‌పేట చంద్రయ్య, ఆర్.బలరామ్, మాస శేఖర్, జిల్లాల ప్రవీణ్, సంఘి స్వామియాదవ్, గౌరయ్య, తెలంగాణ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయం వద్ద రావణ దహనం

**ఎల్.బి.నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో విజయదశమి పర్వదినం సందర్భంగా అమ్మవారి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ముగింపు సందర్భంగా దేవాలయం ఆవరణలో భారీగా ఏర్పాటు చేసిన రావణుడిని దేవాలయం ప్రధాన అర్చకుడు దగ్ధం చేశారు. కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మాజీ సర్పంచ్

### దసరా శుభాకాంక్షలు తెలిపిన కావలి కృష్ణయాదవ్



**నందిగామ, అక్టోబరు 13 ప్రభాతవార్త** దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్ కొడంగల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సిఎంకు పూలబొకే ఇచ్చి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రిని స్వ యంగా కలిసే విధంగా అవకాశం కల్పించిన యంగ్ డైన మిక్ లెజండరీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉమెన్ రైట్స్ పబ్లిక్ సర్వీస్ మోటివేషన్ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాల పిడి ప్రవీణ్‌కుమార్ వికారాబాద్ జిల్లా ఉమెన్ రైట్స్ పబ్లిక్ సర్వీస్ మోటివేషన్ స్వీపర్‌గా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉమెన్ రైట్స్ పబ్లిక్ సర్వీస్ మోటివేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో కమ్మకంతో పదవి భాద్యతలు అప్పజెప్పినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ విధులు నిర్వహిస్తానని ఆయన పెర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు



**నందిగామ, అక్టోబరు 13,ప్రభాతవార్త:** నందిగామ మండలం బుగ్గోనిగూడ మాలాధారణ చేసిన దుర్గమ్మ భక్తులు గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దసరా పండుగ రోజున పూజలు నిర్వహించారు. భవాని మాత ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడపంటలతో సిరి సంపదలతో సంపూర్ణ ఆరోగ్యంతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించమని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి పూజలతో గూడెంలో ఆధ్యాత్మిక భక్తి భావం పండగ వాతావరణం నెలకొంది. ఈ పూజలో మాలదారణ చేసిన దుర్గమ్మ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి, అక్టోబరు 13,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామంలో నెలకొల్పిన దుర్గమాత మండపం వద్ద కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ఆదివారం కనకదుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రైతులకు మంచిగా పంటలు పండాలని అమ్మవారి ఆశీస్సులు అందరిపై చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డినాయకులు మాజీ ఎంపిటిసి రాములు ఏ రాజేందర్ రెడ్డి భకీ రఘు బి శంకర్‌రెడ్డి చిత్తరంజన్ అయ్యప్ప కుమ్మరి రవి ఉదయ్ శ్రీరామ్ భాను నరేందర్ అభిలాష్‌రెడ్డి మహేష్ కృష్ణయ్య శంకర్ జి రామచందర్ స్వాములు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జంగారెడ్డి పల్లి గ్రామంలో పసుల శివకుమార్ తండ్రి రామచంద్రయ్య చాలా రోజులుగా అనారోగ్యంతో ఆదివారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి 10,000 ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవిగౌడ్ బిజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకొండ పాండు జంగారెడ్డిపల్లి బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో..

**తలకొండపల్లి, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జంగారెడ్డి పల్లి గ్రామంలో పసుల శివ అనే యువకుడు కొద్ది రోజులుగా కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఆదివారం మరణించారు. జంగారెడ్డిపల్లి గ్రామ టిఆర్ఎస్ కార్యకర్తలతో విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పసుల శివకుమార్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలువుతూ 1,6000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. అదేవిధంగా పసుల శివకు ఇద్దరు పిల్లల చదువుల బాధ్యతను మేము తీసుకుంటామని చెప్పారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం

### షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 13) :** సనాతన ధర్మాని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. దసరా పండగను పురస్కరించుకొని ఐజా గ్రామంలోని శ్రీ స్వయంభూ కట్టకింది తిమ్మప్ప (శ్రీవెంకటేశ్వర స్వామి) దేవాలయాన్ని ఆయన సందర్శించినట్లు తెలిపారు. స్వామి వారికి దసరా పండగ సందర్భంగా పట్టు వస్త్రాలను పురోహితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. 2012లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న మీ కోసం పాదయాత్రలో భాగంగా ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనాడు దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారని, ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో 35 లక్షల రూపాయలతో టీటీడీ కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు గుర్తుచేశారు. 2012 తర్వాత ప్రతి ఏటా ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నట్లు బక్కని నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు సుధాకర్ గౌడ్, దేవస్థానం కమిటీ సభ్యులు మేకల శ్రీను, పాగుంట నర్సింహులు, తెలుగు నర్సింహులు, షెడ్రేకు, భీమన్న, శేఖర్, ఆలయ ధర్మకర్తలు, పూజారులు దేవాలయ అభివృద్ధి కోసం మరో 50 లక్షల రూపాయలను అందించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ద్వారా చంద్రబాబు నాయుడిని కోరారు.



చించల్‌పేటలో దుర్గమాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



మూభారక్‌పూర్‌లో దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటున్న గ్రామస్తులు



పోచారం అన్నోజిగూడలో జరిగిన దసరా వేడుకల్లో భాగంగా శమీపూజలో పాల్గొన్న చైర్మన్ కొండల్ రెడ్డి



మంబాపూర్ శమీ వృక్షానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా దసరాపండుగ వేడుకలు

**నవాబుపేట అక్టోబరు 13 ప్రభాతవార్త** మండల ప్రజలు శనివారం విజయదశమి దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించి శరన్నవరాత్రులు పూజలు చేసి ప్రధాన వీదుల గుండా శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వగ్రామం చించల్‌పేటలో సతిసమేతంగా పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వాహన పూజలు కూడా చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు అందరు నిర్దేశించిన స్థలానికి చేరుకుని వారాన్ని బట్టి బ్రహ్మనోత్తములు నిర్ణహించిన దిశకు వెళ్ళి భక్తి శ్రద్ధలతో జమ్మి చెట్టుకు పూజలు చేసి గ్రామానికి చేరుకుని జమ్మి ఆకులను పంచుతూ వయోభేదం లేకుండా దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విజయానికి సంకేతమైన ఈ పండగను జయాలు కలగాలని ఆశీస్తు ఈ వేడుకలను పోలీసుల పహర మద్య శాంతియుతంగా జరుపుకున్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 13,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండంలోని అన్ని గ్రామాల్లో శనివారం విజయదశమి పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. బనలు చేసుకుంటు ఊరెగింపుగా ధక్షణ దిశకు వెల్లి జమ్మిచెట్టుకు పూజ చేశారు. అనంతనం గ్రామాల్లోని దేవాలయాల వద్ద జమ్మి ఆకును ఒకరికి ఇకటు ఇచ్చిపుచ్యకుని దసర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుల మతాలకు అతీతంగ ప్రతి ఒక్కరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని సంతోషాలను పంచుకున్నారు. ఇందులో భాగంగానే దువిశరనన:వరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు అంబరానంటాయి. ఆట పాటలు, కోలాటాల, బజనలు, బాందులో ప్రజలు ఉత్సహంగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### పోచారం మున్సిపల్‌లో..

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 13, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌లో దసరా పండుగ జమ్మిపూజ వేడుకలు ఘనంగా జరిగాయి. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో జరిగిన దసరా వేడుకల్లో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని జమ్మిపూజలో పాల్గొన్నారు. అయ్యప్ప ఆలయం ముందు గ్రామ ప్రజలందరితో కలిసి చెడుపై విజయం సాధించిన దానికి సూచికగా విజయపతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ ర్యాలీగా వెల్లి జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మిఆకు పంచుకుంటూ అలైబలై తీసుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ బాలగోని చిన్ననర్సింహులు గౌడ్, నాయకులు కాసుల దానయ్య, పోలగోని వెంకటస్వామి, బోయపల్లి సత్తిరెడ్డి, రాధారపు శ్రీశైలం, నల్లవెల్లి మురళీ, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో...

పోచారం సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ దసరా వేడుకల్లో భాగంగా పలుచోట్ల ఆయుధపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావణ దహన కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన జమ్మీపూజలో కౌన్సిలర్ పాల్గొన్నారు. ఒకరినొకరు దసరా పండుగ శుభాకాంక్షాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దేముల్‌లో ఘనంగా విజయ దశమి వేడుకలు

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం విజయ దశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలోని ఆలయాల నుంచి వీదుల గుండా ర్యాలీగా వెళ్ళి శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు కలుసుకోని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పిండివంటలు ఆరగించారు. దసరాను పురస్కరించుకొని ఆయా గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాతలకు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం ఆటపాటలతో దుర్గాదేవి విగ్రహాలను ఊరెగింపుగా తీసుకెళ్ళి నిమజ్జనం చేశారు.

### అంబరాన్నంటిన దసరా సంబురాలు

**ఆమనగల్లు, అక్టోబర్13,ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో జరిగిన దశకంతుని దహన కార్యక్రమానికి స్థానిక మున్సి పాలిటీ భారీ ఏర్పాట్లు చేసింది. పట్టణ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రావణాసురిని అంతమొందించే కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, జాతీయ ఓబీసీ కమీషన్ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ముగింపు వేడుకలను భారీగా ఏర్పాటు చేశారు. ఆనవాయితీ ప్రకారం గాంధీచౌక్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దుర్గాదేవి శోభాయాత్రను కళాశాల మైదానం వరకు కొనసాగిం చారు. దసరా పండగా సంధర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సీఐ ప్రమోద్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై బి. వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, గోరటి జ్యోతి నర్సింహ్మా, దివ్య శ్రీకాం త్‌సింగ్, విజయ్‌కృష్ణ, బైకని యాదమ్మశ్రీశైలంయాదవ్, సుందూరి ఝాన్సి చంద్రశేఖర్, చెన్నకేశవులు, సోనజయ రాంనాయక్, దుద్దు కృష్ణయాదవ్, కోఆప్షన్‌మెంబర్లు మేడిశెట్టి శ్రీధర్, పాష, ఫర్వీన్ హమీద్, నాయకులు కండె హరిప్రసాద్, పాపిశెట్టి రాము, గజ్జెయాదమ్మ, జెనిగల గిరియాదవ్ తదితరులు ఉన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో శనివారం దసరా సంబురాలు అంబరాన్నంటాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే దసరాను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. షమి పూజ, ఆయుధ పూజలు చేశారు. మండల ప్రజలు జమ్మిని ఒకరికి ఒకరు పంచుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కన్నులపండువగా దుర్గామాత నిమజ్జనం....

మండలంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో కొలువుదీరిన దుర్గామాత విగ్రహాలను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం నిమజ్జనం చేశారు. మండలంలో షాబాద్, తాళ్లపల్లి, హైతాబాద్, సర్దార్‌నగర్, మల్లారెడిగూడ, కుమ్మరిగూడ, గొళ్లూర్‌గూడ, బొబ్బిలిగామ గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను శోభాయాత్ర నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న పోలీస్ అధికారులు, భక్తులు



షమి పూజ చేస్తున్న భక్తులు



గాంధీచౌక్ వద్ద దసరా వేడుకలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు



ఆమనగల్లులో బందోబస్తును పర్యవేక్షిస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్



ఆమనగల్లు శ్రీకన్యకపరమేశ్వరిఆలయంలో చివరి రోజు పూజలు చేస్తున్న భక్తులు

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు

**కడ్తాల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖశాంతులు విరజిల్లుతాయని టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అమ్మవార్లను భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖ సంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు సమకూరుతాయని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని శ్రీ మైసిగండి మైసమ్మ దేవాలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పంచామృతాలను టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు తీసుకొచ్చి అమ్మవారికి క్షీరాభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమాజ శాంతిని కాంక్షించి ప్రజలంతా భక్తి భావంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. శ్రీనివాస్‌గౌడ్, కుటుంబ సభ్యులు అయిళ్ల లక్ష్మమ్మ, అయిళ్ల పద్మశ్రీ, సురేష్, రాజు, ప్రవీణ్, కరుణశ్రీ, ఉమాదేవి, రేణుకాదేవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, బిచ్చునాయక్, రమణారెడ్డి, జోహార్‌లాల్, శేఖర్‌గౌడ్, కుమార్‌గౌడ్, అభి, ప్రధాన అర్చకులు బిచ్చానాయక్ మాదారం యాదగిరి, విజయ్ పాల్గొన్నారు.

## శోభాయమానంగా దుర్గాదేవి శోభయాత్ర

**ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శాస్త్రోక్తతంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవిని ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా శోభాయాత్రతో వెళ్ళి భక్తిశ్రద్ధల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమో హన్‌గుప్త అధ్యక్షతన జరిగిన శోభాయాత్రలో మహిళలు, పురుషులు, పెద్దలు, పిల్లలు, యువత పెద్దసంఖ్యలో హాజరైనారు. సంప్రదాయమైన ఏకీకృత దుస్తులు ధరించి మహిళలు మంగళహారతితో దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్నారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రతిఏడాది లాగే ఈఏడాది కూడా శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్షుడు రాంమోహన్‌గుప్త తెలిపారు. కార్యక్రమంలో బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, బికుమాండ్ల పాండయ్య,నటరాజ్‌యాదయ్యగుప్త, అర్థం నర్సింహ్మా, మేడిశెట్టి శ్రీధర్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, కండె సుమన్, జగన్, సామల కృష్ణయ్య, అర్థం శ్రీనివాస్, అజిలాపూర్ శ్రీనివాస్, కర్నాటి సురేష్, జూలూరి సతీష్, దొంతు సత్యనారాయణ, బికుమాండ్ల శ్యాంసుందర్, సామల వెంకటేశ్, కండె పాండురంగయ్య,గాదె శివకుమార్, శ్యామ్, తదితరులు ఉన్నారు.

## మా సంతకాలు టాంపరింగ్ చేశారు

### షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం నేతలు



సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి ఫిర్యాదు చేస్తున్న షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం నేతలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 13) :** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి గందె సురేష్ ఎవరినీ సంప్రదించకుండా తనకు తానే జనరల్ కౌన్సిల్ సభ్యుల పేర్లను రాసుకొని తమ సంతకాలను టాంపరింగ్ చేసి జిల్లా మహాసభ అధ్యక్షులకు అందజేశారంటూ ఆర్యవైశ్య సంఘం ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్త, పట్టణ అధ్యక్షులు కల్వ యాదగిరి గుప్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ గుప్తకు సంయుక్తంగా ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గందె సురేష్ గుప్త తమను సంప్రదించినది వాస్తవమేనని, కానీ తాను రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, అందుకు మా ఇరువురి మద్దతు కావాలని కోరుతూ ఒక లేఖను తీసుకువచ్చారన్నారు. అందులో గందె సురేష్ చేసిన కార్యక్రమాలు ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా చదివి తాము ఇరువురము సంతకాలు చేశామని, అంతకు ముందే కొంత మంది మండల అధ్యక్షుల సంతకాలు కూడా ఉన్నాయని, వాటిని చూసి మేము కూడా సంతకాలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కానీ రంగారెడ్డి జిల్లా జనరల్ కౌన్సిల్ షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ మండలాలకు సంబంధించి పేర్లు ఉన్న లేఖలో మాత్రం తాము సంతకాలు చేయలేదని, గందె సురేష్ గుప్త మరియు ఆయన సహచరులు కలిసి మాకు ఎలాంటి సమాచారం లేకుండా మా సంతకాలు 33 టాంపరింగ్ చేసిన లేఖను జిల్లా మహాసభకు పంపడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఒక బాధ్యత కలిగిన ప్రస్తుత జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్న గందె సురేష్ గుప్తపై సంఘం తరఫున క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. గందె సురేష్ గుప్త ఇచ్చిన జాబితాను రద్దు పరిచాలని, 2018-2019 సంవత్సరంలో ఉన్న జనరల్ కౌన్సిల్ జాబితాలో కొన్ని మార్పులు చేర్పులు చేసి, తాము ఇరువురము చర్చించుకొని కొత్త జనరల్ కౌన్సిల్ జాబితాను పంపుతామని రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫిర్యాదు ప్రతిని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడికి కూడా పంపినట్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వారు పేర్కొన్నారు.

## గవర్నర్ దత్తాత్రేయ అలయ్ బలయ్‌కు షాద్‌నగర్ నేతలు




అలయ్ బలయ్ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** హర్యానా రాష్ట్ర గవర్నర్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో షాద్‌నగర్‌కు చెందిన బీజేపీ నేతలు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు పాల్గొన్నారు. అనేక సంవత్సరాలుగా దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భిన్నమైన పార్టీ నాయకులను, విభిన్నమైన సిద్ధాంతాలు కలిగిన వారిని ఒకే వేదిక మీదకి తీసుకువచ్చి రాయకీయాలలో నూతన సాంప్రదాయాలను సృష్టించారని వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఏర్పడ్డ జేఏసీకి ఈ సాంప్రదాయం స్ఫూర్తి అని వివరించారు. అనంతరం దత్తాత్రేయ వారిని సన్మానించి స్వాగతించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ కూడా పాల్గొన్నట్లు శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు నగరంలోని ఆయన నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మైహిషాసుర వర్ధినిని దర్శించుకున్న ప్రముఖులు

**మొయినాబాద్ అక్టోబరు12, ప్రభాతవార్త :** దసరా సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమా త చివరి రోజు మహిషాసుర వర్ధిని అవతారాన్ని దర్శించుకున్న చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పామేన భీమ్‌భరత్, సిఐ పవన్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు, మండలంలోని మొయినాబాద్ పంచాయితీలో ఉన్న గుల్షన్ కాలనీలో, కాలనీ అసోసి యేషన్ వారు నవరాత్రుల్లో భాగంగా దుర్గామాత మండపాన్ని ఏర్పాటుచేశారు, గత ఎనిమిది రోజులు నిత్య భక్తులతో పూజలందుకున్న అమ్మవారు, చివరి రోజు మహిషా సుర వర్ధిని అవతారం కావడంతో భక్తులు పోటెత్తి అమ్మవారిని దర్శించుకున్నారు, అశోక్‌దాస్, సుర్యకాంత్ రెడ్డి, శ్రీశైలం, మహేందర్, తుకారం, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, నర్సయ్య, ముత్తుక్రిష్ణ, రాజేష్, సుకుమార్, విజయ్‌కుమార్, నర్సింహా నాయి, గుల్షన్ కాలనీ వాసులు తధితరులు పాల్గోన్నారు,

## వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

**నవాబుపేట అక్టోబరు 13 ప్రభాతవార్త,** అచేతనమైన స్థితిలో ఉన్న వారికి, ఏదైనా సహయం అందిస్తే వారి కళ్ళల్లో కనిపించే ఆనందం ఎనలేని సంతోషాన్ని కలిగిస్తుందనిగ్రేస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు సదాలక్ష్మి అన్నారు. దసరా సందర్భంగా మండల పరిదిలోని పులుమామిడిలో సంస్థ తరుపున వృద్ధ మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ తరుణంలో వారితో కలిసి సద్దుల బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా భావంతో చేపే ఏపనైనా అందులో నిస్వార్థం దాగి ఉంటుంని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఈలాంటి కార్యక్రమానికి కృషి చేస్తునట్లు చెప్పారు. సాటి వారికి సహయం చేయడాన్ని మనుసున్న వారందరు అలవరుచు కోవాలని ఆమె పిలుపునిచ్చారు. చాల కాలంగా స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మమేకమై ఉన్నాని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**పెద్దేముల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేసన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం, పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన పెద్దకుర్వ బాలప్ప (48)కు ఐదు ఎకరాలపొలము ఉంది. అందులో వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగించేవాడు. పంటకు అడవి పందుల బెడదతో ప్రతి రోజు రాత్రి చేనుకు కాపలగావెళ్ళేవాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి చేనుకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఏదో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. గమనించిన గ్రామస్థులు కుటుంబ సభ్యులకు తెలుపగా తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు బాలప్ప మృతిచెందాడు. మృతుడి భార్య అంజిలమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. కుర్వ బాలప్పకు భార్య, ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు.

